# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 159 | పేజీలు : 08 | బుధవారం | 17-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.





## 10 లక్షల కోట్లు కేటాయించాం

- కాంగ్రెస్ వైఖరిపై బండి సంజయ్ నిప్పులు..
- తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు కేటాయించామని వెల్లడి
- తెలంగాణ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్న బండి సంజయ్
- అక్రమ వలసదారుల ఓట్లపై కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్న
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని వ్యాఖ్య

2

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు..

కరచాలనం చేసుకున్న మోదీ, ట్రంప్




- ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సుకు ద ప్రధాని మోదీ హాజరు
- హర్మూజ్ గుండా చమురు సరఫరా సులభతరమైందన్న ట్రంప్
- రష్యా చమురుపై త్వరలో మళ్లీ ఆంక్షలు విధిస్తామని వెల్లడి

2

## సన్నవడ్ల విత్తనాలు సబ్సిడీ పై ఇవ్వాలి

సీఎం రేవంత్ రెడ్డి



- వ్యవసాయ శాఖపై సీఎం సమీక్ష
- ఏడు రకాల సన్నవడ్ల విత్తనాలను సబ్సిడీపై ఇవ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- అదనపు కలెక్టర్లకు యూరియా పంపిణీ బాధ్యత అప్పగించాలని ఆదేశం

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

విత్తనాల సరఫరా నుంచి పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో నిర్దిష్ట కార్యచరణ అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వచ్చే వ్యవసాయ సీజన్ సాఫీగా జరిగేలా ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. బోనస్ వచ్చే ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతు వేదికల్లో సబ్సిడీ రేట్లతో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్ని రకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారానే బుక్ చేసే విధానం తీసుకురావాలని అన్నారు. రామగుండం కర్మాగారంలో ఉత్పత్తయ్యే ఎరువులు అత్యధికంగా తెలంగాణకే

## ఓటరు జాబితా సవరణ...

బూత్ లెవల్ క్యాడర్ కు మంత్రి సీతక్క దిశానిర్దేశం

- బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక వంటివారన్న సీతక్క
- ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని సూచన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపు

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తెలంగాణ మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో

## 2 వేల కోట్ల స్కామ్

- పిల్లల గుడ్లు, పప్పుల్లో రూ. 2 వేల కోట్ల స్కామ్
- రేవంత్ అన్నదమ్ములే కోటీశ్వరులయ్యారంటూ హరీశ్ రావు ఫైర్!
- గురుకుల పాఠశాలల్లో భారీ కుంభకోణం జరిగిందన్న హరీశ్
- తమ శాఖల్లో ఏం జరుగుతోందో కూడా తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని ఎద్దేవా
- పిల్లలకు ఇచ్చే గుడ్లు, పప్పుల్లో కూడా స్కామ్ చేస్తారా అని మండిపాటు

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్‌గా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శల డోస్ పెంచాయి. తాజాగా జరిగిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఆ వీడియో నాది కాదు..

నాపై కుట్ర జరుగుతోంది

పంజాబ్ సీఎం భగవంత్ మాన్



2

- పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌ను బహిష్కరించాలంటూ అకల్ తఖ్త్ ఆదేశం
- సిక్కు గురువుల చిత్రాలపై మద్యం చల్లారని ఆరోపణలతో వివాదం
- ఆ వీడియో ఫేక్, తనపై జరుగుతున్న కుట్ర అని సీఎం మాన్ స్పష్టీకరణ
- మాన్‌ను 'గురు ద్రోహి'గా ప్రకటించిన సిక్కు మత పెద్దలు
- జూన్ 29న సిక్కు ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరు కావాలని ఆజ్ఞ

## అనితపై అనుచిత వ్యాఖ్యలు..

గుడివాడ అమర్‌నాథ్‌పై మహిళా కమిషన్ సీరియస్



2

- అనితను 'మేకప్ మంత్రి' అన్న గుడివాడ అమర్‌నాథ్
- అమర్‌నాథ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాయపాటి శైలజ
- సమన్లు ఇచ్చేందుకు రెడీ అవుతున్న మహిళా కమిషన్

## నీట్ రీ-టెస్ట్..

కేంద్ర నిర్ణయాలపై అన్నామలై ఘాటు వ్యాఖ్యలు

- నీట్ రీ-టెస్ట్ భద్రతా ఏర్పాట్లపై అన్నామలై విమర్శలు
- భారీ భద్రతా చర్యలు విద్యార్థుల్లో ఒత్తిడి పెంచుతాయన్న నేత
- పరీక్ష సమయం పెంపుపైనా అభ్యంతరం పారదర్శకతతో పాటు
- విద్యార్థుల మానసిక ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలని సూచన

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి 'వుయ్ ది లీడర్స్' పేరుతో కొత్త రాజకీయ వేదికను ప్రారంభించిన తమిళనాడు నేత అన్నామలై.. తాజాగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జూన్ 21న

## విధానాలను విమర్శించండి.. వ్యక్తులను కాదు..

అమర్నాథ్‌కు పవన్ కల్యాణ్ క్లాస్!

- 'మేకప్ మంత్రి' అంటూ హోంమంత్రి అనితపై అమర్నాథ్ వ్యాఖ్యలు
- మహిళల దుస్తులు, రూపంపై వ్యాఖ్యలు అవమానకరమన్న పవన్
- రాజకీయ విమర్శలు విధానాలపై మాత్రమే ఉండాలని సూచన
- కూటమి నేతలు సంయమనంతో స్పందించాలని హితవు

2

హైదరాబాద్ పల్స్,అమరావతి

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన 'మేకప్' వ్యాఖ్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. మహిళల దుస్తులు, రూపురేఖలపై వ్యాఖ్యానించడం వారిని అవమానపరచడమేనని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలే తప్ప వ్యక్తిగత అంశాలపై కాదన్నారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన పవన్ కల్యాణ్



## 'సీబీఎన్‌ఏ361 డిగ్రీస్'

సింగపూర్‌లో 'సీబీఎన్‌ఏ361 డిగ్రీస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

- చంద్రబాబు దార్శనిక నిర్ణయాలను విశ్లేషిస్తూ ఈ పుస్తకం రూపకల్పన
- ప్రపంచ నేతలు లీ క్వాన్ యూ, జెసిందాతో పోల్చిన రచయిత శ్రీనివాస ప్రసాద్
- త్వరలో తెలుగు, హిందీ సహా పలు భారతీయ భాషల్లో పుస్తకం విడుదల
- కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం

2




హైదరాబాద్ పల్స్,ఢిల్లీ

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షత, దార్శనికతపై రాసిన 'సీబీఎన్‌ఏ361 డిగ్రీస్.. పాలీమ్యాథ్' అనే పుస్తకాన్ని సింగపూర్‌లో ఆవిష్కరించారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని విడుదల

## మెట్రోపై వివక్ష లేదు..

- హైదరాబాద్ మెట్రోపై మాకు వివక్ష లేదు..రేవంత్ రెడ్డి అలా మాట్లాడటం సమంజసం కాదు : కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- దేశవ్యాప్తంగా మిగతా మెట్రోల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర సహకారం ఉంటుందని వెల్లడి
- కేంద్రానికి రేవంత్, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదని ఎద్దేవా




2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దేశవ్యాప్తంగా మిగతా మెట్రోల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర సహకారం ఉంటుందని తెలిపారు. సాంకేతిక, ఆర్థిక విషయాలు చర్చించి రాష్ట్ర ప్రభుత్వాలు

# ఓటరు జాబితా సవరణ...

మొదటి పేజీ తరువాయి

జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక వంటివారని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన హ్యాండ్‌బుక్‌లోని నిబంధనలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, క్షేత్రస్థాయిలో ఓటర్లకు అండగా నిలవాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతినకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ సహా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 2 వేల కోట్ల స్కామ్

మొదటి పేజీ తరువాయి

గురుకుల పాఠశాలల టెండర్లలో ఏకంగా రూ. 2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ విసిరిన సవాళ్లకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. గురుకులాల్లో యూనిఫాంలు, ట్రైల కోసం రూ. 1,200 కోట్లు.. ఉప్పులు, పప్పులు, చికెన్, గుడ్ల కోసం రూ. 800 కోట్లకు టెండర్లు పిలిచారని, ఈ రెండు కలిపితేనే రూ. 2,000 కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు. తమ శాఖల్లో ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో మంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. చివరకు గురుకులాల్లో చదువుకునే పేద పిల్లలకు పెట్టే గుడ్లు, పప్పుల్లో కూడా స్కామ్ చేస్తారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఎన్నికల ముందు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని హరీశ్ రావు గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క మహిళ కూడా కోటీశ్వరురాలు కాలేదని, అయితే రేవంత్ అన్నదమ్ములు మాత్రం కోటీశ్వరులయ్యారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రే స్వయంగా మొత్తం టెండర్లు పిలుస్తూ, ఆ నిధులన్నీ తన అన్నదమ్ములకే కట్టబెడుతున్నారని.. అందుకే ఈ వ్యవహారాలు రాష్ట్ర మంత్రులకు కూడా తెలియడం లేదని ఆరోపించారు.

# 'సీబీఎన్‌ఏ361 డిగ్రీస్'

మొదటి పేజీ తరువాయి

చేశారు. అనంతరం పుస్తకం తొలి ప్రతులను సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, రాష్ట్ర మంత్రి పి. నారాయణ, అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వివిధ సందర్భాల్లో తీసుకున్న కీలక నిర్ణయాలను లోతుగా విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. 'రేపటికోసం' దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ ఈ పుస్తకాన్ని రచించగా, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలోకి అనువదించారు. ఈ సందర్భంగా రచయిత శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ.. సింగపూర్ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ, న్యూజిల్యాండ్ మాజీ ప్రధాని జెసిండా ఆర్డర్న్ వంటి ప్రపంచ స్థాయి నేతల మాదిరిగానే చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటారని విశ్లేషించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన రూపొందించిన విజన్‌లు, అమరావతి రాజధాని నిర్మాణం పట్ల చూపిస్తున్న శ్రద్ధ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ పుస్తకంలో ఏపీ రెరా మాజీ ఛైర్మన్ రామనాథ్ పలు సందర్భాల్లో వెల్లడించిన అభిప్రాయాల్లోని కీలక అంశాలను కూడా పొందుపరిచినట్టు రచయిత తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా సింగపూర్ రూపకర్త లీ క్వాన్ యూ శతజయంతిని పురస్కరించుకుని విడుదల చేసిన ప్రత్యేక వెండి నాణేన్ని అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి బహూకరించారు.గతంలో విడుదలైన 'చంద్రబాబు శ.0' పుస్తకం సాఫ్ట్ కాపీని సుమారు 8 మిలియన్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. దాని స్ఫూర్తితో రూపొందిన ఈ పుస్తకాన్ని త్వరలోనే తెలుగు, హిందీ సహా పలు భారతీయ భాషల్లోకి తీసుకురానున్నట్టు ప్రకటించారు. రాజకీయ పరిశోధకులు, నాయకత్వ లక్షణాలపై అధ్యయనం చేసేవారికి, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెరా మాజీ ఛైర్మన్ రామనాథ్, కేవీ సత్యనారాయణ, శంకర ప్రసాద్‌తో పాటు సింగపూర్‌లోని పలువురు తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

# విధానాలను విమర్శించండి.. వ్యక్తులను కాదు..

మొదటి పేజీ తరువాయి

మహిళల గురించి మాట్లాడేటప్పుడు ప్రజాప్రతినిధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనితను లక్ష్యంగా చేసుకున్న వ్యాఖ్యలు మహిళలందరినీ కించపరిచినట్లేనని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారి మాటలను సమాజం నిశితంగా గమనిస్తుందని గుర్తు చేశారు.రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమేనని, అయితే అవి విధానాలకు మాత్రమే పరిమితం కావాలని పవన్ అన్నారు. ఏదైనా విధానం నచ్చకపోతే దానిపై విమర్శలు చేయాలని, వ్యక్తిగత దూషణలు సరైన పద్ధతి కాదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నేతల వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు.అలాగే అధికార కూటమి నేతలకు కూడా పవన్ సూచనలు చేశారు. ప్రతిపక్షాల వ్యాఖ్యలకు స్పందించే సమయంలో సంయమనంతో వ్యవహరించాలని, అసభ్య భాషకు తావివ్వకుండా ప్రజలు మెచ్చే రీతిలో గట్టిగా బదులివ్వాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ ఉపయోగించే భాషను కూటమి నేతలు అనుసరించాల్సిన అవసరం లేదన్నారు.

# నీట్ రీ-టెస్ట్..

మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్న నీట్ రీ-టెస్ట్ కోసం చేపట్టిన భారీ భద్రతా ఏర్పాట్లు విద్యార్థుల్లో విశ్వాసం పెంచడం కంటే ఒత్తిడికి గురి చేసే ప్రమాదం ఉందని విమర్శించారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణల నేపథ్యంలో కేంద్రం ఎన్నడూ లేని విధంగా భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ భద్రత, భారత వైమానిక దళం ద్వారా ప్రశ్నపత్రాల రవాణా, ఏఐ ఆధారిత సీసీటీవీ పర్యవేక్షణ, బయోమెట్రిక్, ఫేషియల్ రికగ్నిషన్ తనిఖీలు, పలుదశల తనిఖీలు వంటి చర్యలను ఆయన ప్రస్తావించారు.ఇలాంటి ఏర్పాట్లు అత్యంత సున్నితమైన భద్రతా ఆపరేషన్లలో కనిపిస్తాయని, విద్యార్థుల పరీక్షలకు మాత్రం అరుదుగా ఉంటాయని అన్నారు. పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులు ఇప్పటికే ఒత్తిడిలో ఉంటారని, ఇలాంటి కఠిన తనిఖీలు వారిలో మరింత ఆందోళన పెంచే అవకాశం ఉందని పేర్కొన్నారు.అలాగే పరీక్ష సమయాన్ని 180 నిమిషాల నుంచి 195 నిమిషాలకు పెంచడంపైనా అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) లక్ష్యం విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించడమేనని, ప్రస్తుత చర్యలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. పరీక్షల పారదర్శకతను కాపాడుతూనే విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని అన్నామలై సూచించారు.

# 10 లక్షల కోట్లు కేటాయించాం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోకి అక్రమంగా చొరబడిన వలసదారుల గురించి కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అక్రమ వలసదారులతో ఇక్కడి ముస్లిం సమాజాన్ని పోల్చడం ద్వారా కాంగ్రెస్ వారిని అవమానిస్తోందని, తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.గత పన్నెండేళ్లలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రం ఏకంగా రూ. 10 లక్షల కోట్లు కేటాయించిందని వెల్లడించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల అభివృద్ధికి వేల కోట్లు ఇచ్చామన్నారు. రాష్ట్రం వేగంగా దూసుకుపోవాలంటే 'డబుల్ ఇంజన్ సర్కార్' రావాలని, ఈసారి ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని ప్రజలను కోరారు.మావోయిస్టుల గురించి మాట్లాడుతూ... సమాజంలో తుపాకీ సంస్కృతి, మారణహోమంతో సాధించేది ఏమీ లేదన్నారు. ఏమీ తెలియని మైనర్ పిల్లల చేత తుపాకులు పట్టించడం అత్యంత దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది మావోలు లొంగిపోయారని, ఇంకా ఆ ఆలోచనల్లో ఉన్నవారు భవిష్యత్తు కోసం మారాలని పిలుపునిచ్చారు.

# అనితపై అనుచిత వ్యాఖ్యలు..

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు హద్దులు దాటుతున్నాయి. హోంమంత్రి వంగలపూడి అనితను ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. మహిళా మంత్రిని 'మేకప్ మంత్రి' అని సంబోధిస్తూ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తీవ్రంగా ఖండించారు.రాజకీయాల్లో విధానాలపై విమర్శలు ఉండాలి గానీ, ఒక మహిళా ప్రజాప్రతినిధి రూపం, దుస్తులు, మేకప్ గురించి మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదని రాయపాటి శైలజ స్పష్టం చేశారు. ఇది హోంమంత్రిని మాత్రమే కాకుండా మొత్తం మహిళా సమాజాన్ని కించపరచడమేనని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా మహిళా రిజర్వేషన్లపై చర్చ జరుగుతున్న వేళ, ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు మరికొంత మంది మహిళలు రాజకీయాల్లోకి రాకుండా నిరుత్సాహపరుస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. నైతిక విలువలు లేనివారు నాయకులు కాలేరని హితవు పలికారు.ఈ వ్యవహారాన్ని మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తోంది. కేవలం వ్యాఖ్యలు చేయడమే కాకుండా, వాటిని సమర్థించుకునేలా అమర్‌నాథ్ మాట్లాడటంపై కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీకి లేఖ రాయాలని నిర్ణయించింది. అలాగే గుడివాడ అమర్‌నాథ్‌కు సమన్లు జారీ చేయనుంది.

# ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు..

మొదటి పేజీ తరువాయి

ఫ్రాన్స్‌లోని ఇవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కీలకమైన 'ఔట్‌రీచ్ సెషన్'లో భాగంగా ఆయన ప్రపంచ నేతలతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పరం కరచాలనం చేసుకుని, ప్రత్యేకంగా చర్చించుకోవడం విశేషం.ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రష్యా చమురుపై త్వరలోనే అమెరికా మళ్లీ ఆంక్షలు విధించే అవకాశం ఉందని సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఇటీవలే కుదిరిన ఒప్పందం కారణంగా హర్మూజ్ జలసంధి గుండా చమురు సరఫరా సులభతరమైందని, ఇది రష్యాపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పిస్తుందని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో మాస్కోపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచేందుకు జీ7 దేశాలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సాధారణంగా జీ7 సభ్య దేశాలు, తాము ఆహ్వానించిన ఇతర దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ఔట్‌రీచ్ సెషన్‌ను నిర్వహిస్తాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక ఆర్థిక, రాజకీయ సవాళ్లపై విస్తృతంగా చర్చించి, సరైన పరిష్కార మార్గాలను కనుగొనడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం.

# ఆ వీడియో నాది కాదు..

మొదటి పేజీ తరువాయి

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌పై సిక్కుల అత్యున్నత పీఠం అకల్ తఖ్త్ జారీ చేసిన మతపరమైన ఆదేశాలు (హుకుమ్నామా) రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఒక వివాదాస్పద వీడియో ఆధారంగా సీఎం మాన్‌ను సిక్కు సమాజం నుంచి బహిష్కరించాలని అకల్ తఖ్త్ నిన్న ఆదేశాలు జారీ చేయగా, ఈరోజు సీఎం మాన్ దీనిపై తీవ్రంగా స్పందించారు. ఆ వీడియోతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అది తనపై జరుగుతున్న కుట్ర అని, తప్పుడు ప్రచారమని ఆయన కొట్టిపారేశారు.ఒక వీడియో సందేశంలో సీఎం మాన్ మాట్లాడుతూ.. "అకల్ తఖ్త్ సాహిబ్‌ను నేను అత్యున్నతంగా గౌరవిస్తాను. కానీ, మతపరమైన పదవుల్లో ఉన్న కొందరు తమ రాజకీయ యజమానుల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న వ్యక్తికి, నా ఎత్తుకు, శరీర నిర్మాణానికి ఎలాంటి పోలిక లేదు. నన్ను, ఆమ్ ఆద్మీ పార్టీని అప్రతిష్ఠపాలు చేసేందుకే ఈ కుట్ర పన్నారు" అని వివరించారు.అంతకుముందు నిన్న అమృత్‌సర్‌లో సమావేశమైన సిక్కు మత పెద్దలు, సీఎం మాన్‌ను 'గురు ద్రోహి' (గురువుకు వ్యతిరేకి), 'ఖల్సా పంత్ విరోధి' (సిక్కు సమాజానికి వ్యతిరేకి)గా ప్రకటించారు. సిక్కు గురువుల చిత్రపటాలపై భగవంత్ మాన్ మద్యం చల్లుతున్నట్లుగా ఉన్న వీడియో సిక్కుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని అకల్ తఖ్త్ జతేదార్ జియాని కుల్దీప్ సింగ్ గర్గాజ్ తెలిపారు. ఆ వీడియో ఏఐ-జనరేటెడ్ కానీ, మార్ఫింగ్ చేసింది కానీ కాదని వారు స్పష్టం చేశారు. ఈ ఆదేశాల ప్రకారం సిక్కు సమాజం మాన్‌ను బహిష్కరించాలని పిలుపునిచ్చారు.ఈ వివాదం ఈ ఏడాది జనవరి 4న మొదలైంది. గురుద్వారా విరాళాల పెట్టె (గురు కీ గోలక్)పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, సిక్కు గురువులు, ఉగ్రవాది జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే చిత్రాలను అగౌరవపరిచారని మాన్‌పై ఫిర్యాదు అందింది. ఈ క్రమంలోనే జనవరి 15న ఆయన అకల్ తఖ్త్ ఎదుట హాజరయ్యారు. గతంలో ప్రకాశ్ సింగ్ బాదల్, సుర్జిత్ సింగ్ బర్నాలా తర్వాత అకల్ తఖ్త్ ముందు హాజరైన మూడో ముఖ్యమంత్రిగా మాన్ నిలిచారు.ఇదే సమావేశంలో, పంజాబ్ అసెంబ్లీ ఇటీవల ఆమోదించిన మత గ్రంథాల అపవిత్రత నిరోధక చట్టంపై చర్చించేందుకు పార్టీలకు అతీతంగా సిక్కు ఎమ్మెల్యేలు, మంత్రులందరినీ జూన్ 29న తమ ముందు హాజరుకావాలని అకల్ తఖ్త్ ఆదేశించింది. మొత్తం మీద అకల్ తఖ్త్ ఆదేశాలు, సీఎం మాన్ ప్రతిస్పందనతో పంజాబ్‌లో ఈ వివాదం మరింత ముదురుతోంది.

# సన్నవడ్ల విత్తనాలను సబ్సిడీపై ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించి, ఎరువులపై వాస్తవ పరిస్థితిని వివరించాలని సీఎం తెలిపారు.

రైతుల వివరాల నమోదు

రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని సీఎం అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్?లో రానున్న వ్యవసాయ సీజన్‌పై సమీక్ష నిర్వహించారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సూచనలను సమీక్షించారు. వచ్చే సీజన్ కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పుడే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని అదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, పౌరసరఫరాల శాఖ ఎండీ, ప్రణాళిక శాఖ కార్యదర్శి సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేశారు.

అందుబాటులో 7 రకాల సన్న వడ్ల విత్తనాలు

కనీస మద్దతు ధరలు కేంద్రం నిర్దేశించిన కోటాకు అనుగుణంగా రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో అకాల వర్షాలు, తూకం, రవాణా, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో 7 రకాల సన్న వడ్ల విత్తనాలను రైతు వేదికల్లో సబ్సిడీ రేట్లతో అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు.

సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం

వ్యవసాయ శాఖలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ ఆధారిత విధానాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని విత్తనాల నుంచి కొనుగోళ్ల వరకు మొత్తం వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ప్రారంభించిన ఏఐ పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలు అధ్యయనం చేయాలని చెప్పారు.

రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ

ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్ని రకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారా బుక్ చేసే విధానం తీసుకురావాలని సీఎం ఆదేశించారు. యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. పంపిణీ బాధ్యతను జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగించాలని చెప్పారు. ఖరీఫ్ సీజన్?కు అవసరమైన యూరియా కేటాయింపులపై ఎప్పటికప్పుడు కేంద్రానికి లేఖలు రాయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సూచించారు. రైతు వేదికలను పూర్తిగా రైతులకు ఉపయోగపడే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. రైతులు అక్కడే తమ వివరాలు నమోదు చేసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

# మెట్రోపై వివక్ష లేదు..

మొదటి పేజీ తరువాయి

సహకరిస్తే సాకారమవుతాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

**తెలంగాణ ప్రజలకు జవాబుదారీ**

తెలంగాణ కావున, కిషన్ రెడ్డి వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని, అనాలోచితంగా, దుందుడుకుగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సమంజసం కాదని హితువు కిషన్ రెడ్డి పలికారు. తెలంగాణ అభివృద్ధి పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. మోదీకి, తనకు, కేంద్రానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదని ఎద్దేవా చేశారు. తామ రేవంత్ రెడ్డికి జవాబుదారీ కాదని, తెలంగాణ ప్రజలకు జవాబుదారీ అని వెల్లడించారు.

**హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం**

తెలంగాణ అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పని చేశామని, ఇప్పుడూ పని చేస్తామని, తెలంగాణకు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ బిడ్డగా, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశానని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దిల్లీకు వచ్చి రెండుసార్లు ధర్నా చేశామని గుర్తు చేశారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించానని గుర్తు చేశారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్న కేంద్రమంత్రి హితువు పలికారు. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశానని తెలిపారు. రేవంత్ రెడ్డి కోరితే రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టలేదని, కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టిందని పేర్కొన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2 కోసం కేసీఆర్ సహకరించకలేదని ఆరోపించారు

# పైన టెనంట్స్.. కింద స్టూడెంట్స్.. ఇదెక్కడి న్యాయం..?

- అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న కిడ్స్ ప్లే స్కూల్స్
- మమల్ని ప్రశ్నించే దైర్యం ఎవరికీ ఉంది అంత మా ఇష్టం అంటున్న స్కూల్ ఏజమాన్యం
- మేము స్కూల్లే పెడతాం ఇంకా ఏమైనాల పెడతాం మీకు అభ్యన్తం ఏంటి.
- పిల్లల అధిక ఫీజులు వారి చదువు పేరుతో వారి ప్రాణాలతో చెలగాటం ఆడితే సాహించేదిలేదు.
- షేక్ ఫయాజ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ మేడ్చల్ జిల్లా సెక్రటరీ

**కుత్బుల్లాపూర్, జూన్ 16, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
కుత్బుల్లాపూర్ క్రైసర్ నగర్లో స్కూల్ ఫీజ్లకు ఆశ పడి తమ ఇష్టనుసారంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. కనీస వసతులు లేకుండా స్కూల్స్ నడుపుతున్నరు. ఏజమాన్యం అందులో యువన్ విద్యాలయం ప్లే స్కూల్ ఒకటి చిన్న పిల్లకు సైతం ప్లే స్కూల్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడం ఒక తంతుగా మారింది. అసలే జీరో పర్మిషన్తో ఉన్న నిర్మాణం పైగా కమర్షియల్ షట్టర్స్ అందులో ఎటువంటి సెట్ బ్యాక్, ఫైర్ సేఫ్టీ లేకుండా చిన్న పిల్లల స్కూల్ నడపటం అనేది గమనార్హం. అక్కడ ఏదైనా ప్రమాదం జెరిగినఅప్పుడు ఎవరు బాద్యులు.? అభం శుభం తెలియని పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పైగా పైన అద్దెకు గదులు ఇస్తూ కింద చిన్న పిల్లల పాఠశాలలు నడపటం అనేది ఘోరం దీనిపై తగిన చెర్యలు తీసుకోవాలి అని, విద్య సంస్థకు సంబంధిత అధికారులకు తగిన చెర్యలు తీసుకొవాలి. అలాగే రేపు మా తరుపున మా బస్తి తరపున (ఏం ఈ ఓ)కు ఈ పాఠశాలలో ఎలాంటి పర్మిషన్ ఉందా






తెలిచేయాలి అని వినతి పత్రం అందచేస్తాము అని అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ మేడ్చల్ జిల్లా సెక్రటరీ షేక్ ఫయాజ్ అన్నారు.

# అక్రమ నిర్మాణలు పట్టించుకోని మండల అధికారులు.?

**ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకోవాలి**


**అక్రమ సెల్లార్ జి ప్లస్ త్రీ నిర్మాణాలు తెలిసి కూడా ఎందుకు మౌనం ?**

**రాజకీయ నాయకులకు అధికారులు తలవంచాల్సిందేనా ?**

**జిల్లా కలెక్టర్ ఈ అక్రమ నిర్మాణాలపై దృష్టి పెడితే గాని అధికారులు పనిచేసే పరిస్థితి కనిపించడం లేదు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా అక్రమ సెల్లార్ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు జరుగుతున్న మండల అధికారుల మౌనం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి చుంచుపల్లి మండలంలో నెలకొన్నది. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతున్న ఐటీడీఏ అధికారులు స్పందించరా ? అధికారులు రాజకీయ నాయకుల మాటలకు లోబడి వారు చేసే వృత్తిని మర్చిపోయిన పరిస్థితి చుంచుపల్లి మండలంలో ఏర్పడ్డది. అక్రమమని తెలిసినప్పటికీ అధికారులు అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయంలేకపోతంన్నారం. దీనికంతటికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని తెలుస్తుంది. వర్షాలు వచ్చి రోడ్లన్నీ జలమయమై మునిగిపోతే పరిస్థితి ఏమిటి? రాజకీయ నాయకులు కాపాడుతారా ప్రజల ప్రాణాలతో చెలగాటాలెదుకు అనీ నిలదీస్తున్న ప్రజలు. గిరిజన చట్టాలను అధికారుల అండదండలతోటే తుంగలో తొక్కుతున్నారని గిరిజన నాయకులు వాపోతున్నారు. ఐటిడిఏ అధికారులు స్పందించి గిరిజనుల చట్టాలని కాపాడాలని అక్రమ సెల్లార్ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయాలని గత ఐదు సంవత్సరాలుగా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై ఒక కమిటీని వేసి అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గిరిజన చట్టాలను కాపాడాలని కోరుతున్న ప్రజలు. రేపు రాబోయే వర్షాలకు





విద్యానగర్ పంచాయతీ ఈ అక్రమ కట్టడాలతో వర్షం నీరు వెళ్లడానికి దారి లేక మునిగిపోయే పరిస్థితి కచ్చితంగా వస్తుందని దానికి పూర్తి బాధ్యత మండల పంచాయతీ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని చుంచుపల్లి మండలం ప్రజలు విద్యానగర్ ప్రజలందరూ గమనిస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా పలు రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు ఈ అక్రమ నిర్మాణాలను ఖండించాలని విద్యానగర్ పంచాయతీ మునిగిపోకుండా చూడాలని కోరుతున్న ప్రజలు.

# ప్రజల కోసం నడిచే అడుగులే నిజమైన నాయకత్వానికి నిదర్శనం

**వేపలగడ్డ రహదారి కోసం మెండి భాస్కర్ చేస్తున్న పోరాటం ప్రజా బాధ్యతకు అద్దం**

**వేపలగడ్డ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు వినతిపత్రం**

**ప్రజల సమస్య పరిష్కారానికి మెండి భాస్కర్ నిరంతర పోరాటం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండలంలోని వేపలగడ్డ గ్రామానికి మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులు మూడున్నర నుంచి నాలుగు సంవత్సరాలుగా పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో గ్రామస్తుల రాకపోకలు కష్టసాధ్యంగా మారాయి. ఈ సమస్య పరిష్కారం కోసం వేపలగడ్డ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఆదివాసీ నాయకులు మెండి భాస్కర్ గత కొంతకాలంగా నిరంతరం కృషి చేస్తున్నారు. ఎంపీడీవో, ఐటిడిఏ పీఓ, సంబంధిత శాఖల అధికారులను పలుమార్లు కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పాత్రికేయుల ద్వారా పత్రికల్లో కథనాలు ప్రచురింపజేసి ప్రజల సమస్యను వెలుగులోకి తీసుకువచ్చారు. తాజాగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేసిన మెండి భాస్కర్, వేపలగడ్డ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణ పనులను పునఃప్రారంభించి పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, "ప్రజా సమస్యను తన



సమస్యగా భావించి అధికారుల చుట్టూ తిరుగుతూ, ప్రజల తరఫున నిరంతరం పోరాడుతున్న వెండి భాస్కర్ కృషి అభినందనీయమని" పేర్కొన్నారు. "రోడ్డు కేవలం ప్రయాణ మార్గం కాదు... గ్రామ అభివృద్ధికి జీవనాడి. ఆ జీవనాడి కోసం మెండి భాస్కర్ చేస్తున్న కృషి ప్రజలకు ఆశాకిరణంగా మారింది." మెండి భాస్కర్ పడుతున్న కష్టం వృధా కాదని ప్రజలు అనేకులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ ఉద్యమ సైనికుల గళం వినిపించేందుకు మహాసమ్మేళనం

**హైదరాబాద్ పల్స్, జూన్ 16, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం, గౌరవప్రదమైన గుర్తింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఏకతాటిపైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తుపాకుల రామ్‌చందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం డోర్నకల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వేలాది మంది ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు. ఉద్యమ సమయం లో చేసిన త్యాగాలు, ఎదుర్కొన్న కష్టాలు, రాష్ట్ర సాధనలో పోషించిన పాత్రను గుర్తిస్తూ ఉద్యమకారులకు తగిన గౌరవం, గుర్తింపు లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో జూన్ 21న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాసమ్మేళనం ఉద్యమకారుల ఐక్యతకు ప్రతీకగా నిలవనుందని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మేడి రాజేష్, మండల అధ్యక్షుడు శనిగరపు పవన్, రాష్ట్ర నాయకుడు సాంద్రగిరి కృష్ణమూర్తి (కిట్టు), జిల్లా




నాయకులు ఈర్ల సురేష్‌బాబు, భీమనబోయిన కృష్ణ, డాక్టర్ అజ్జర్, వెంకన్న, కడవెండి భానుప్రసాద్, ఎండీ ఫరీద్, ఎస్కే గౌస్, ఆవిరి అశోక్‌తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# దళితుల ఇనాం భూములపై అక్రమాల ఆరోపణలు.. ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు






**కుత్బుల్లాపూర్, జూన్ 16, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
దుండిగల్-గండి మైసమ్మ మండలం దూలపల్లి డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 150/1లో ఉన్న తమ ఇనాం భూమిపై అక్రమాలు జరిగాయని సురకొంటి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. బాధితుల కథనం ప్రకారం, తమకు చెందిన 2 ఎకరాల 14 గుంటల భూమిలో కొంత భాగాన్ని జీపీఏ ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి, పహాణిలో మ్యూటేషన్ నమోదు చేయించుకున్నారని పేర్కొన్నారు. అదే పత్రాల ఆధారంగా నకిలీ ఓ ఆర్ సి పొందడంతో పాటు భూమిని నాలా కన్వర్షన్ చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. రఘువీర్ సింగ్ పేరిట ఉన్న 137 ఖాతా నంబర్ భూమికి తమ ఇనాం భూములతో ఎలాంటి సంబంధం లేదని, సురకొంటి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ భూమిని ఆధారంగా చేసుకుని జరిగిన రిజిస్ట్రేషన్లు చెల్లవని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు. అధికారులు అవినీతికి పాల్పడి దళితులకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు.

# కాలనీల అభివృద్ధి, సమస్యలపై ప్రత్యేక దృష్టి : ముద్దం నరసింహ యాదవ్

**డివిజన్లోని పలు కాలనీల సమస్యలపై వినతుల స్వీకరణ**

**ఓల్డ్ బోయిన్పల్లి, జూన్ 16, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిదిలోని పలు కాలనీల సమస్యలపై కాలనీ వాసులతో మాజీ కార్పొరేటర్ తన నివాసంలో సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ,ఎల్బీ నగర్,రాజ రాజేశ్వరి నగర్ ప్రాంత వాసులు కాలనీలలో అభివృద్ధి, ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని సానుకూలంగా స్వీకరించిన ఆయన, కాలనీలోని మౌలిక సదుపాయాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖల అధికారులతో చర్చిస్తానని తెలిపారు.

# నమో యువ కాన్‌క్లేవ్ - 12 ఏళ్ల మోదీ సుపరిపాలన సన్నాహక సమావేశం.....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా "నమో యువ కాన్‌క్లేవ్ – 12 ఏళ్ల మోదీ సుపరిపాలన " కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశం ఎంఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే నమో యువ కాన్‌క్లేవ్‌ను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయడం, కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను యువతకు చేరవేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువమోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగదీప్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ పాల్గొని మార్గ నిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన, యువతకు కల్పించిన అవకాశాలు, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా దేశం సాధించిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "యువశక్తే దేశశక్తి... మోదీ నాయకత్వంలో అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి" అని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ దయ్యాల కుమారస్వామి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, జిల్లా నాయకులు శేఖర్ రెడ్డి, ముక్కెర్ల గణేష్, మేకల పాండు, కత్తుల శంకర్, తీరాల శంకర్, సాయి ప్రసాద్, శ్రీకాంత్, రావుల సంతోష్, భాను ప్రసాద్, మహేష్, సిద్దు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# నూతన రెక్టర్,రిజిస్ట్రార్‌కు విద్యార్థుల శుభాకాంక్షలు

**తెలంగాణలో ఉన్న 216 ఇంజినీరింగ్ కళాశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష**





**కూకట్‌పల్లి, జూన్ 16, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** జేఎన్‌టీయూహెచ్ నూతన రెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డా. ఏ. దామోదరంని, నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన డా. జయలక్ష్మిని జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, విద్యా రంగంలో విశేష అనుభవం కలిగిన డా. ఏ. దామోదరం గతంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా సేవలందించడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి డేటా మేనేజ్‌మెంట్ సలహాదారుగా పనిచేయడం అలాగే జేఎన్‌టీయూహెచ్ స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డైరెక్టర్‌గా సేవలందించడం విశేషమన్నారు. కంప్యూటర్ సైన్స్ రంగంలో అనేక పరిశోధనలు, 44 పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించడం విశ్వవిద్యాలయానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే నూతన రిజిస్ట్రార్ డా. జయలక్ష్మి జేఎన్‌టీయూహెచ్ యూజీసీ వ్యవహారాల డైరెక్టర్‌గా, మాజీ ప్రిన్సిపాల్‌గా సేవలందించడం, విద్యా, పరిశోధన రంగాల్లో 100కు పైగా జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురించడం 15 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించడం అలాగే స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు, ఏ.ఐ.సి.టీ.ఈ లిలావతి అవార్డు వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకోవడం గర్వకారణమన్నారు. డా. ఏ. దామోదరం, డా. జయలక్ష్మి నాయకత్వంలో జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమం, పరిశోధన, ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడతాయనిలి విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌డీ స్కాలర్ చల్లా రామకృష్ణ రెడ్డి బీటెక్ విద్యార్థులు జయరామ్, సాయిరామ్, అఖిల, నవ్య, మనీష్, యశోవర్ధన్, రామ్, విశ్వజిత్, హర్ష, నితిన్, సంపత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గృహ కార్మికుల సమస్యలపై రాజి లేని పోరాటం, భారీ ధర్నా

**ఇందిరా పార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్**

**అశోక్ నగర్, జూన్ 16,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా జూన్ 16 న తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ (టీ.డి.డబ్ల్యు.యూ) అధ్యక్షురాలు ఆన్ జోసెఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని గృహ కార్మికులకు సంఘీభావం తెలిపారు. డొమెస్టిక్ వర్క్ ఈజీ వర్క్ అనే నినాదంతో నిర్వహించిన ఈ ధర్నాకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ నుంచి సుమారు 500 మంది మహిళా గృహ కార్మికులు హాజరై తమ సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గృహ కార్మికులు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించడంతో పాటు పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. గృహ కార్మికుల ప్రధాన డిమాండ్లు ముందు పెట్టారు. గృహ కార్మికులకు ఈఎస్ఐ (ఈఎస్ఐ) సౌకర్యాన్ని కల్పించాలి. గృహ కార్మికుల సంక్షేమం,సామాజిక భద్రత కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలి. సొంత ఇల్లు లేని గృహ కార్మికులకు గృహ వసతి కల్పించాలి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ) కన్వెన్షన్ --189ను అమలు చేయాలి. ధర్నా అనంతరం గృహ కార్మికుల ప్రతినిధులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముద్దం నర్సింహ యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గృహ కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్ ఇన్చార్జ్ నిర్మల, గీత, పద్మ, మేరీ, వారి బృందం పాల్గొన్నారు.




# పాకిస్తాన్ హ్యాండ్లర్‌తో లింకులు..
# బీహార్ మదరసా నిర్వాహకుడిని అరెస్ట్ చేసిన మధ్యప్రదేశ్ ఏటీఎస్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, సెంట్రల్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ ప్రేరేపిత హ్యాండ్లర్లపై దేశ వ్యాప్తంగా బలగాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల్లో ఏటీఎస్ అధికారులు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బీహార్ మదరసా నిర్వాహకుడిని మధ్యప్రదేశ్ ఏటీఎస్ అరెస్ట్ చేశారు. దీంతో దేశంలో విస్తరిస్తున్న ఒక అంతరాష్ట్ర ఉగ్రవాద ప్రేరేపిత నెట్‌వర్క్‌ను ఏటీఎస్ ఛేధించింది. ఈ కేసుకు సంబంధించి బీహార్‌లో మదరసా నడుపుతున్న ఇజార్ ఉల్హాక్ అనే వ్యక్తిని తాజాగా అరెస్ట్ చేసింది. బీహార్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్, లోకల్ పోలీసుల సహాయంతో మధుబని జిల్లాలో ఈ అరెస్ట్ జరిగింది. తాజా అరెస్టుతో ఈ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో పట్టుబడిన వారి సంఖ్య నాలుగుకు




చేరిందని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు.

**అధికారుల సమాచారం ప్రకారం..**

ఈ నెట్‌వర్క్ వెనుక పాకిస్తాన్‌కు చెందిన ఒక హ్యాండ్లర్ ఉన్నాడు. ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్స్ ద్వారా రహస్య ఆన్‌లైన్ గ్రూపులను నడుపుతూ, భారతీయ యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించేలా బ్రెయిన్ వాష్ చేస్తున్నట్లు కేంద్ర నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ నెట్‌వర్క్‌లో మొదటి అరెస్ట్ గత శుక్రవారం భోపాల్‌లో జరిగింది. అక్కడ మహ్మద్ ఫరాజ్ అనే హోమియోపతి క్లినిక్ ఉద్యోగిని అరెస్ట్ చేయగా, అతనిచ్చిన సమాచారంతో ఉత్తరప్రదేశ్ లోని సహారన్‌పూర్‌కు చెందిన నయీమ్ అబ్దుల్లా ఖురేషీని, రాజస్థాన్ లోని అల్వార్‌కు చెందిన మహ్మద్ షకీర్‌ను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి జిహాదీ సాహిత్యం, తీవ్రవాద వీడియోలు ఉన్న ఎలక్ట్రానిక్ డివైజ్‌లను ఏటీఎస్ సీజ్ చేసింది. ప్రస్తుతం బీహార్‌లో దొరికిన ఇజార్ ఉల్హాక్‌ను ట్రాన్సిట్ రిమాండ్‌పై బుధవారం మధ్యప్రదేశ్‌కు తీసుకువచ్చి విచారించనున్నారు.

# విద్యార్థుల కోసం ఉచిత అల్పాహారం మరియు పాల పథకం

***బొల్లారం సదర్ బజార్లో ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్***

**బొల్లారం, జూన్ 16, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఉచిత అల్పాహారం మరియు పాల పథకాన్ని ప్రవేశపెట్టింది. విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఆకలిని నివారించడం మరియు బడి మానేసే వారి సంఖ్యను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు రోజుకో రుచికరమైన టిఫిన్ అందిస్తున్నారు. (ఉదాహరణకు ఇడ్లీ, ఉప్మా, పూరీ, పొంగల్, బోండా) వారంలో 3 రోజులు పాలు అందిస్తుండగా, మిగిలిన 3 రోజులు రాగి మాల్ట్ (రాగి జావ) ఇస్తున్నారు. ప్రభుత్వం ఈ పథకం కోసం ఏటా రూ. 720 కోట్లు (అల్పాహారం కోసం రూ. 540 కోట్లు, పాల కోసం రూ. 180 కోట్లు) ఖర్చు చేస్తోంది. ఉచిత అల్పాహారం మరియు పాల పథకాన్ని బొల్లారం సదర్ బజార్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోంది. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో రాణించగలరు అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి రోజూ పోషకాహారంతో కూడిన అల్పాహారం మరియు పాలు అందిస్తాం. పేద



విద్యార్థులకు ఇది ఎంతో మేలు చేస్తుంది అని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రామలింగారెడ్డి, విక్రమాదిత్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జూన్ 16, హైదరాబాద్ పల్స్ న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక పల్లె ప్రకృతి వనం సమీపంలో మంగళవారం సాయంత్రం పోలీసులు నిర్వహించిన తనిఖీలలో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. ఒడిశా రాష్ట్రం నుండి ములుగు జిల్లా మంగపేట మండలానికి బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్‌పై గంజాయిని తరలిస్తుండగా, బూర్గంపాడు ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వ్యక్తుల వద్ద నుండి సుమారు రూ.1,05,000 విలువైన 2.1 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బడే భరత్ (20 సంవత్సరాలు) ఉప్పరపల్లి వెంకటేష్ (26 సంవత్సరాలు) మంగపేట మండలం, ములుగు జిల్లా. 2.1 కిలోల గంజాయి. బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# పేదల ఇండ్లు కూల్చే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కూల్చివేతలను అడ్డుకున్న బి.ఆర్.ఎస్ నేత మన్నే క్రిషాంక్**



**సికింద్రాబాద్, జూన్ 16,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మీ ఇండ్ల కోసం నేను న్యాయపోరాటం చేస్తాను. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేదల ఇండ్లు కూల్చే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అంబేద్కర్ హట్స్ పరిధిలో 40 ఏళ్లుగా నివసిస్తున్న 650 కుటుంబాల గుడిసెలను బుల్డోజర్లతో కూల్చే యత్నం. బుల్డోజర్‌కు అడ్డంగా వెళ్లి పేదల ఇండ్లు కూల్చకుండా అడ్డుకున్న బీ.ఆర్.ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్. ఇందిరమ్మ ఇండ్ల కట్టిస్తామని చెప్పి ఉన్న గుడిసెలు కూల్చివేస్తే ప్రజలు ఎక్కడికి వెళ్లాలని అధికారులను నిలదీత. కాంగ్రెస్ ప్రభుత్వంపై న్యాయపరంగా పోరాడి,తమకు అండగా ఉంటానని బాధితులకు క్రిషాంక్ హామీ ఇచ్చారు.

# తాగునీటి సమస్యను పరిష్కారించిన చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్

**తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు....**

**కొత్త మోటర్ ఏర్పాటు చేసి ప్రారంభించిన చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు 11వ వార్డులో గత కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు మున్సిపల్ పాలకవర్గం శాశ్వత పరిష్కారం చూపింది. వార్డులో నీటి కొరత తీవ్రంగా ఉందని 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి నవజీవన్ బీడీ కంపెనీ ఎదురుగా ఉన్న ఖాళీ బోర్ వద్ద కొత్త మోటర్ ఏర్పాటు చేయించారు. మంగళవారం రోజు చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ కొత్త మోటర్‌ను ప్రారంభించారు. దీంతో వార్డులో తాగునీటి సరఫరా మెరుగుపడడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వేసవి కాలంలో నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ చర్య ఉపశమనాన్ని కలిగించిందని వార్డు వాసులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జూకంటి సంపత్, మాజీ కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, జూకంటి రమేష్, మున్సిపల్ సిబ్బంది రాజు, సురేందర్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. కొత్త మోటర్ ఏర్పాటు ద్వారా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.

## కుప్పకూలిన చమురు ధరలు.. భారత్‌లో పెట్రోల్ ధరలు తగ్గేనా..!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, న్యూఢిల్లీ :**
అమెరికా, ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగించేందుకు అంగీకారం కుదిరిందన్న వార్తల నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో ఒక్కసారిగా చమురు ధరలు పడిపోయాయి. ఈ కీలక పరిణామంతో అంతర్జాతీయ చమురు ధరల సూచీ బ్రెండ్ క్రూడ్ ధర ఏకంగా 4.7 శాతం క్షీణించి బ్యారెల్‌కు 83.24 డాలర్లకు పడిపోయింది. యుద్ధం సమయంలో అది గరిష్టంగా120కు చేరిన విషయం తెలిసిందే. ఈ స్థాయిలో చమురు ధరలు దిగివస్తోన్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గిస్తుందా? లేదా? అని వాహన, ఆతిథ్య పరిశ్రమ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. మరోవైపు అధిక ధరలతో అల్లాడుతున్న వినియోగదారులు ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఓటు వేయలేదనే ఆగ్రహమా..? మహిళ ఉపాధిపై కక్ష రాజకీయాల నీడ..!

### ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికురాలిని తొలగించే ప్రయత్నాలపై ఆరోపణలు




**హైదరాబాద్ పల్స్, జూన్ 16, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంలో రాజకీయ కక్షసాధింపు ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. గ్రామ సర్పంచ్ ఎన్నికల సమయంలో తమకు మద్దతు ఇవ్వలేదనే కారణంతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న నాగంటి మంగమ్మ మహిళా కార్మికురాలిని విధుల నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం గ్రామంలో జోరుగా సాగుతోంది. స్థానికుల కథనం ప్రకారం, సదరు మహిళ చాలా కాలంగా ఎలాంటి ఫిర్యాదులు లేకుండా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ఇటీవల ఆమెపై ఒత్తిడి పెరిగినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో జరిగిన రాజకీయ విభేదాలే ఈ పరిణామాలకు కారణమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పథకాల కింద పనిచేస్తున్న సిబ్బందిపై రాజకీయ ప్రభావం చూపడం సరైన పద్ధతి కాదని గ్రామంలోని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించే హక్కు ఉందని, ఆ కారణంతో ఎవరి ఉపాధికైనా భంగం కలిగించడం సమంజసం కాదని పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి వాస్తవాలను వెలికితీయాలని, ఆరోపణల్లో నిజం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రీ ప్రైమరి కేంద్రాలను రద్దు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ గాంధీ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడి హెల్పర్స్ అండ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు స్వప్న మాట్లాడుతూ....ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చేయలేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, మాధవి, లక్ష్మి, ఉందిరా, దేవిక, భారతి, చంద్రకళ, ప్రభావతి, వసంత, సుజాత, సోనీ, కవిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**డీఎస్పీ కార్యాలయ రికార్డుల పరిశీలన, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచన.**

**ప్రతి నెల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, సంగారెడ్డి ప్రతినిధి:
వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం నాడు సంగారెడ్డి సబ్-డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయ రికార్డులను, దర్యాప్తులో ఉన్న కేసులను పరిశీలిస్తూ వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో కేసులు, అత్యాచార కేసులు, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసులో చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని అన్నారు.అదేవిధంగా ప్రతి




నెల తప్పనిసరిగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను గుర్తించి అవసరమైతే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలపై వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. నేరాల నివారణలో, జరిగిన నేరాలను ఛేదించడంలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ తనిఖీలు నిర్వహించాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ఎస్‌హెచ్‌ఓలకు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు. తనిఖీలకు సంబంధించిన విజిటింగ్ కాపీలను జిల్లా పోలీసు కార్యాలయానికి సకాలంలో పంపించాలని సూచించారు. ప్రతి రికార్డు సీసీటీఎన్ఎస్‌లో నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.డీఎస్పీ కార్యాలయ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారి భార్యపై అత్యాచారం.. ఆపై మతం మార్చి ఘోరం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, సెంట్రల్ బ్యూరో:** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారి భార్యపై ఆమె స్నేహితుడు అత్యాచారానికి ఒడిగట్టడమే కాకుండా బలవంతంగా మతమార్పిడికి పాల్పడటం కలకలం రేపింది. వారి వేధింపులు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ఇక భరించలేక చివరకు జరిగిన విషయంలో తన భర్తకు చెప్పడంతో తాజాగా పోలీసులకు ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు అయాజ్ మదారేతో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేయగా మరో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. .

**అసలేం జరిగిందంటే:**
నాగ్?పూర్?కు చెందిన ఐఏఫ్ అధికారి భార్య (24) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. ఈ క్రమంలో ఆమెకు తన క్లాస్ మెట్ అయిన అయాజ్ తాజ్ మదారే అనే వ్యక్తి ఒక భూమి విషయంలో మాట్లాడాలంటూ బాధితురాలికి దగ్గర అయ్యాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక భూమికి సంబంధించి మాట్లాడుదామని ఒక హోటల్?లో సమావేశానికి ఆహ్వానించినట్లు బాధితురాలు ఆరోపించింది. అక్కడ తనకు శీతలపానియంలో మత్తు పదార్థం కలిపి ఇచ్చాడని ఆ తర్వాత తాను



స్పృహ కోల్పోయిన తనపై అత్యాచారానికి పాల్పడి రహస్యంగా వీడియోలు, ఫోటోలు తీశాడని ఆరోపించింది. అంతటితో ఆగకుండా ఆ వీడియోలను చూయిస్తూ బ్లాక్ మెయిల్ చేసి అతడి స్నేహితులతో కూడా కలిసి పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డినట్లు ఆరోపించింది. ఈ విషయం బయటకు చెబితే ఫోటోలు, వీడియోలు తన భర్తకు పంపిస్తానని, సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించినట్లు పేర్కొంది.

**మతమార్పిడి పెళ్లి:**
మే 31న కల్మేశ్వర్ అనే ప్రాంతానికి తీసుకువెళ్లి ఓ మౌలానా సాయంతో మతం మార్చి బలవంతంగా వివాహం చేసుకున్నాడని, అలాగే తనను బీఫ్ తినాలని బలవంతం చేశాడని ఆరోపించింది. అతడి వేధింపులు తాళలేక చివరకు ఈ విషయం తన భర్తకు చెప్పింది. దాంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

**కీలకంగా మారిన వీడియో:**
రంగంలోకి దిగిన పోలీసులు అయాజ్ సహా ముగ్గురిని అరెస్టు చేయగా మతమార్పిడి ఆరోపణలు ఎదుర్కొంటున్న మౌలానా కోసం గాలింపు చేపట్టారు. కాగా ఈ కేసులో ఒక వీడియో కీలక సాక్ష్యంగా మారింది. ఆ వీడియోలో నిందితుడు అయాజ్ సదరు మహిళకు మత్తు మందు ఇచ్చి ఓ ద్రవాన్ని చల్లుతూ హిప్నటైజ్ చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. డీసీపీ సురేష్ రెడ్డి మాట్లాడుతూ బాధితురాలి ఫిర్యాదు మేరకు లోతైన విచారణ జరుపుతున్నామని ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ టెస్ట్ కు పంపించామన్నారు. పరారీలో ఉన్న మౌలానా కోసం ఒక బృందం మధ్యప్రదేశ్‌కు వెళ్లిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటన నాగపూర్‌లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. అయితే ఇటీవల టీసీఎస్ లో తోటీ ఉద్యోగులపై బలవంతంగా మతమార్పిడుల ఘటన పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులోనూ ఏకంగా మౌలాన చేత బాధితురాలికి మతమార్పిడి చేయడంతో పాటు ఏకంగా పెళ్లి చేసుకోవడం, బీఫ్ తినమని బలవంత పెట్టడం తీవ్ర కలకలం రేపుతోంది.

## 10 రాష్ట్రాలకు కేంద్రం హైఅలర్ట్.. రైతులకు బిగ్ అలర్ట్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, సెంట్రల్ డెస్క్ :**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌పై పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన 'ఎల్ నినో' ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉందన్న హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశంలోని దాదాపు 10 రాష్ట్రాలలో దీని ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని అంచనా వేస్తున్న తరుణంలో, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వర్షపాతం తక్కువగా నమోదయ్యే జిల్లాల్లో ముందస్తుగా ప్రత్యామ్నాయ ప్రణాళికలను సిద్ధం చేయాలని, రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించి భరోసా కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు.ప్రతికూల వాతావరణ పరిస్థితులు తలెత్తితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా.. ప్రమాదం పొంచి ఉన్న జిల్లాలను ముందే గుర్తించాలని మంత్రి సూచించారు. అక్కడి స్థానిక వాతావరణానికి, నేల స్వభావానికి అనుగుణంగా ప్రత్యేక పంటల ప్రణాళికను రూపొందించాలన్నారు. "ఆయా ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూమిలో తేమ నిర్వహణ, అంతర పంటల సాగు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల రకాలపై రైతులకు ముందస్తుగా విస్తృత అవగాహన కల్పించాలి" అని మంత్రి స్పష్టం చేశారు. రైతులను కంగారు పెట్టే సమాచారం కాకుండా, శాస్త్రీయ విశ్లేషణలతో కూడిన ఖచ్చితమైన పరిష్కార మార్గాలను మాత్రమే వారికి చేరవేయడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని ఆయన నొక్కి చెప్పారు.

**ఈ రాష్ట్రాలకు హైఅలర్ట్ - కలెక్టర్లకు ఆదేశాలు:**
మహారాష్ట్ర (ముఖ్యంగా విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాలు), కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ (ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం వంటి వర్షభావ జిల్లాలు), గుజరాత్ (సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు), రాజస్థాన్ (పశ్చిమ ప్రాంతం), మధ్యప్రదేశ్ (పశ్చిమ జిల్లాలు), తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా / బీహార్.

**పప్పుధాన్యాల స్వయంసమృద్ధి.. పత్తి సాగుకు ప్రాధాన్యత**
దేశీయంగా పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్‌ను వేగవంతం చేస్తోంది. పంటల మార్పిడి విధానంలో భాగంగా కందులు, మినుములు, పెసల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అవసరమైన సాంకేతిక సాయం, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు, పత్తి ఉత్పాదకతను మెరుగుపరిచి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఆధునిక శాస్త్రీయ పద్ధతులు, మల్చింగ్ (నేలపై కప్పు వేయడం) అంతర పంటల విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు.



**ఎరువుల ముందస్తు సరఫరా.. శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయికి రావాలి:**
దేశవ్యాప్తంగా సాగునీటి నిల్వలు, ఎరువుల లభ్యతపై సమీక్షిస్తూ, ప్రస్తుతం జాతీయ స్థాయిలో ఎరువుల నిల్వలు ఆశాజనకంగానే ఉన్నాయని మంత్రి తెలిపారు. అయితే, రుతుపవనాల పురోగతికి అనుగుణంగా మైక్రో-లెవెల్‌లో ఏ జిల్లాలోనూ ఎరువుల కొరత ఏర్పడకుండా ముందస్తుగానే సరఫరాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఐకార్ సంస్థలు, రాష్ట్ర వ్యవసాయ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పరిశోధనా సంస్థల వద్ద ఉన్న ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానం సకాలంలో నేరుగా పంట పొలాల్లోకి చేరినప్పుడే ఈ విపత్కర పరిస్థితుల్లో ఖరీఫ్ పంటలు సురక్షితంగా ఉంటాయని శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యాఖ్యానించారు.

# అత్యంత అరుదైన ఖనిజంపై కన్నేసిన భారత్, రష్యాతో సీక్రెట్ డీల్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, సెంట్రల్ బ్యూరో :** భవిష్యత్తు ఇంధన అవసరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'రేర్ ఎర్త్' (అరుదైన ఖనిజాల) సరఫరాలో చైనా గుత్తాధిపత్యానికి గండి కొట్టేందుకు భారతదేశం సరికొత్త వ్యూహాన్ని రచిస్తోంది. ఇందులో భాగంగా రష్యాలోని అత్యంత శీతల ప్రాంతమైన సైబీరియాలోని 'టామ్‌టర్' ఖనిజ నిక్షేపాలపై భారత్ కన్నేసింది. ప్రభుత్వ యాజమాన్యంలోని 'ఐఆర్ఈఎల్' (ఇండియా రేర్ ఎర్త్ లిమిటెడ్), రష్యాకు చెందిన ప్రముఖ చమురు సంస్థ 'రోస్నెఫ్ట్'తో రేర్ ఎర్త్ ఖనిజాల శాంపిల్స్ సేకరణ కోసం ముమ్మర చర్చలు జరుపుతున్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది.

**ప్రభుత్వ మార్గాల ద్వారా రహస్య చర్చలు..**

గత ఏడాది రోస్నెఫ్ట్ సంస్థ హస్తగతం చేసుకున్న సైబీరియాలోని 'యాకుటియా' ప్రాంతంలో ఉన్న టామ్‌టర్ డిపాజిట్, ప్రపంచంలోనే ఇంకా వెలికితీయని అతిపెద్ద రేర్ ఎర్త్ నిక్షేపాలలో ఒకటిగా పరిగణించబడుతోంది. లభించిన సమాచారం ప్రకారం.. ఇరు దేశాల మధ్య ఈ చర్చలు అత్యున్నత ప్రభుత్వ మార్గాల ద్వారా సాగుతున్నాయి. ఈ ఖనిజ శాంపిల్స్‌ను మొదట రష్యాలోనే ప్రాసెస్ చేసి, ఆ తర్వాత తదుపరి పరిశోధనల కోసం భారతదేశానికి రవాణా చేయనున్నారు. ఈ నిక్షేపాల్లోని ఖనిజాల నాణ్యత, మిశ్రమంపై స్పష్టత వచ్చిన తర్వాతే భారత్ ఇందులో మరింత లోతుగా పెట్టుబడులు పెట్టే ఆలోచనలో ఉంది. చైనాతో సరిహద్దు సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో, ఈ అరుదైన ఖనిజాల కోసం చైనాపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని భారత్ భావిస్తోంది.

**రేర్ ఎర్త్ ఖనిజాలు ఎందుకు అంత కీలకం?**

ఎలక్ట్రిక్ వాహనాల మోటార్లలో వాడే శక్తివంతమైన శాశ్వత అయస్కాంతాల తయారీకి, క్లీన్ ఎనర్జీ పరికరాలకు మరియు అత్యాధునిక రక్షణ రంగానికి ఈ రేర్ ఎర్త్ మూలకాలు ప్రాణాధారం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈ ఖనిజాల సరఫరా వ్యవస్థపై చైనా పూర్తి నియంత్రణ కలిగి ఉంది. భారతదేశంలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద రేర్ ఎర్త్ నిక్షేపాలు (సుమారు 7.23 మిలియన్ మెట్రిక్ టన్నులు) ఉన్నప్పటికీ, వాటిని వాణిజ్య స్థాయిలో అత్యంత స్వచ్ఛమైనదిగా మార్చి.. వేరుచేసే అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలు ప్రస్తుతం దేశంలో లేవు. అందుకే గతేడాది నవంబర్‌లో భారత ప్రభుత్వం రేర్ ఎర్త్ మాగ్నెట్ తయారీ రంగానికి మద్దతుగా రూ.7,300 కోట్ల (ఏ770.77 మిలియన్ల) భారీ ప్యాకేజీని కూడా ఆమోదించింది.

**భారత్ గ్లోబల్ స్కెచ్..**

జపాన్, సౌత్ కొరియాతోనూ చర్చలు, కేవలం రష్యాతోనే కాకుండా, రేర్ ఎర్త్ అయస్కాంతాలను వాణిజ్యపరంగా




తయారు చేయడానికి జపాన్, దక్షిణ కొరియా కంపెనీలతో కూడా ఐఆర్ఈఎల్ చర్చలు జరుపుతోంది. ఇవే కాకుండా అర్జెంటీనా, ఆస్ట్రేలియా మరియు మలావి దేశాలలో కూడా రేర్ ఎర్త్ మైనింగ్ అవకాశాలను భారత్ అన్వేషిస్తోంది. ఈ గ్లోబల్ నెట్‌వర్క్ ద్వారా 2029 నుంచి 2030 మధ్య కాలంలో భారతదేశంలోనే స్వయంగా రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ఉత్పత్తిని ప్రారంభించాలని ఐఆర్ఈఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రోస్నెఫ్ట్ వంటి రష్యా ఇంధన రంగ సంస్థలపై అమెరికా కఠినమైన ఆంక్షలు విధించిన తరుణంలో.. భారత్ రష్యాతో జరుపుతున్న ఈ చర్చలు అంతర్జాతీయంగా తీవ్ర ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# 40 లక్షల టన్నుల బొగ్గు మాయం: సీఎం రేవంత్ కు కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16 :** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక రంగానికి గుండెకాయ వంటి ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) పరిధిలో బొగ్గు నిల్వలకు సంబంధించి భారీ అక్రమాలు జరుగుతున్నాయంటూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ లో నిల్వ ఉన్న బొగ్గు లెక్కలు సరిపోలడం లేదని, అక్కడ ఉద్దేశపూర్వకంగానే మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై త్వరగా సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సింగరేణి పరిధిలోని పరిణామాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సంస్థలోని బొగ్గు నిల్వల జవాబుదారీతనం విషయంలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఆరోపించారు. కొంతకాలంగా వస్తున్న ఈ ఆరోపణలను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నిజానిజాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి నిజాలు బయటకు రాకపోతే సంస్థ



ఉనికికే ప్రమాదమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

**సింగరేణి భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన**

ఒకవేళ ఈ అక్రమాలపై ప్రభుత్వం సకాలంలో స్పందించి, తగిన నివారణ చర్యలు తీసుకోకపోతే సింగరేణి కాలరీస్ సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని కిషన్ రెడ్డి హెచ్చరించారు. సింగరేణి కేవలం విద్యుత్ రంగానికే కాకుండా, తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి, వేలాది మంది స్థానిక కార్మికుల ఉపాధికి ప్రధాన ఆధారం. ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రభుత్వ సంస్థలో జరుగుతున్న ఇటువంటి మోసాలు దాన్ని క్రమంగా బలహీనపరుస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బొగ్గు తవ్వకాలు మరియు రవాణా ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘిస్తూ కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు భారీగా అక్రమ లబ్ధి పొందుతున్నట్లు వస్తున్న ఫిర్యాదులను ఆయన ఈ లేఖలో ప్రస్తావించారు. ఈ రకమైన అవినీతి చర్యల వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటమే కాకుండా, సింగరేణి విశ్వసనీయత కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే నిష్పక్షపాత విచారణ జరిపించి, తగిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆయన కేంద్ర బొగ్గు మంత్రిగా కోరుతున్నట్లు తెలిపారు.కేంద్ర బొగ్గు శాఖ మంత్రి నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయడంతో ఈ వివాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. సింగరేణిలో బొగ్గు నిల్వల అదృశ్యానికి గల కారణాలపై ప్రభుత్వం స్పందించాల్సిన సమయం ఆసన్నమైందని కార్మిక సంఘాలు కూడా అంటున్నాయి. ప్రజా శ్రేయస్సు, ప్రభుత్వ సొత్తు రక్షణ దృష్ట్యా ప్రభుత్వం పారదర్శకమైన విచారణకు ఆదేశిస్తుందా..? లేదా..? అనే అంశంపై ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతమైంది.

# వాలంటీర్ నియామకం కోసం గౌరవ వేతనాన్ని ఇచ్చిన సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్

**గ్రామ విద్యాభివృద్ధి కోసం మొదటి ప్రాధాన్యత....**

**పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్నా ప్రభుత్వం, దాతల ద్వారా వనరులను సమకూరుస్తా....**

**రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్....**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, మండల విద్యాధికారి (ఎంఇఓ) చందా రమేష్ ల చేతులమీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.... గ్రామ విద్యాభివృద్ధి కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నానని, పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్నా ప్రభుత్వం ద్వారా, దాతల ద్వారా వనరులను సమకూరుస్తానని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అవసరాల దృష్ట్యా తనకు ప్రతి నెల ప్రభుత్వం నుండి వచ్చే



గౌరవ వేతనాన్ని ఈ నెల నుండి విద్యా వాలంటీర్ నియామకం కొరకు విరాళం ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులందరూ బాగా చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి (ఎంఇఓ) చందా రమేష్ మాట్లాడుతూ.... గ్రామంలో యంగ్ అండ్ డైనమిక్ సర్పంచ్ ఉన్నారని, విద్యకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని, మండలంలోని సర్పంచులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని, విద్యార్థులందరూ ఫోను వినియోగం తగ్గించి, పుస్తకాలు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని



అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సమ్మ మాట్లాడుతూ... సర్పంచ్ తమ గౌరవ వేతనాన్ని విద్యా వాలంటీర్ కోసం కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా బడిబాటలో కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ప్రతి ఇంటికి ప్రచారం చేస్తూ తల్లిదండ్రులకు మార్గ నిర్దేశం చేసినందుకు సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, మండల విద్యాధికారి చందా రమేష్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కల్వకుంట్ల కవిత , ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 12 ఏళ్ల పాలనలో కార్పొరేట్లకు పండగ...సామాన్య ప్రజలకు దండగ....

**కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ?12 ఏళ్ల బీజేపీ పాలనలో కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రుణమాఫీ, పన్నుల మినహాయింపులు ఇచ్చి వారికి రోజు పండుగ చేశారని, కానీ సామాన్య ప్రజలపై జీఎస్టీ పరోక్ష పన్నుల రూపంలో నేటికి 24 లక్షల కోట్ల భారం మోపడంతో వారి బతుకులు దండగ చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ధ్వజమెత్తారు. ఆలేరులో "12 ఏళ్ల బిజెపి పాలన - పరిశీలన అనే అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్ కి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని జనరల్ ఖాతా తీయమని మోసం చేశాడని, నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశారని, కరోనా సమయంలో సరైన ప్రణాళికలు లేక ఐదు లక్షల మంది చనిపోవడానికి, ప్రజల కష్టాలకు ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆరోపించారు. ?అంతేకాకుండా, కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కుల పోరాటం కోసం కార్మిక సంఘాల ఏర్పాటును ప్రశ్నార్థకం చేస్తూ కార్మికుల హక్కులను కాల రాశాడని, రైతుల నడ్డి విరిచేలా వ్యవసాయ వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడం ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పరాకాష్ట అని విమర్శించారు.?నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతూ, నీట్, యూజీసీ - నెట్ తో సహా దేశంలో వివిధ పరీక్షల ప్రశ్నాపత్రాలు పదే పదే లీకవుతుండటం ఈ ప్రభుత్వ వైఫల్యానికి కారణమని చెప్పారు. ?మణిపూర్లో మహిళలని నగ్నంగా ఊరేగించిన ఘటనలో ప్రధాని మోదీ నోరు మెదపకపోవడం అత్యంత దారుణమని, ఇది దేశానికి అవమానకరం అని ఆక్షేపించారు. బిజెపి విధానాలు ప్రశ్నించే వాళ్ళని దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారని ప్రజల ఆరపలవాట్ల పైన దాడి చేసి చంపారని ప్రశ్నించిన వారిని గౌరీ లంకేష్ కాల్ బుర్గి



అరవింద్ పాఠశాల ఎలాంటి వారిని అంతమందించారని బిజెపి 12 ఏళ్ల పాలనలో దేశంలో ఉన్న 55 లక్షల కోట్ల అప్పు 200 లక్షల కోట్లకు చేరిందని దేశ అప్పు పెరిగింది తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. అంతేకాకుండా 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు 400 రూపాయలు ఉన్న గ్యాస్ బండ ధర ఈరోజు వెయ్యి రూపాయలు దాటిందని 60 రూపాయలు ఉన్న పెట్రోలు ధర 115 రూపాయలు దాటించడంలో కార్పొరేట్ కంపెనీల జేబులు నింపడంలో బిజెపి నాయకత్వం పోటీ పడుతుందని అన్నారు ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన ఇన్సూరెన్స్ కంపెనీగా పేరుపొందిన ఎల్ఐసి ని ప్రైవేట్ పరం చేయడం రైల్వేలను ప్రైవేటు పరం చేయడం దేశ సంపదను ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో బడా పెట్టుదారులకు లాభం చేకూర్చడంలో 12 సంవత్సరాల బిజెపి పరిపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. 60 సంవత్సరాల కాలంలో దేశంలోని అందరి ప్రధాన మంత్రులు చేసిన అప్పు 55 లక్షల కోట్లు అయితే మన ప్రధానమంత్రి విశ్వ గురువు ఈ 12 ఏళ్ల కాలంలోనే ఎప్పుడు మూడు రేట్లు పెంచారని అది ప్రత్యక్షంగా కార్పొరేట్ల జేబులునింపడం కోసమే వెళ్ళిందని అన్నారు. దేశ ప్రజలకు మౌలిక వసతులు అదనంగా కల్పించ లేదని దేశ ప్రజల ఆర్థిక స్థితి మెరుగు పడలేదని అలాంటప్పుడు లక్షల కోట్ల చేసిన అప్పు ఏమైందో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజల ముందు ఉంచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్, సిపిఎం పట్టణ మండల నాయకులు వడ్డేమాన్ బాలరాజు, గనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, సంఘీ రాజు, మోరిగాడి అజయ్, చౌడబోయిన అంజయ్య, మిట్ట శంకరయ్య, చెన్న రాజేష్, నాయకులు కటకం సుదర్శన్, కొరుటూరు ఉపేందర్, గొడుగు దాసు, రేగోటి ప్రశాంత్, మహిళా సంఘం నాయకులు మోరీగాడి స్వరూప, అయిలీ చంద్రకళ, ఘనగాని భాగ్యమ్మ, మోరిగాడి అనిత, మోరిగాడి మంజుల, ఐలి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాంజీ నాయక్, ఏఏపీసీ చైర్‌పర్సన్ సునీత, ప్రధానోపాధ్యాయుడు రాజు చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం నిర్వహించి వారికి విద్యా ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌందర్య, క్రాంతి పాల్గొని విద్యార్థులకు ఆశీర్వాదాలు అందించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల విద్యాభ్యాసానికి ఇది శుభారంభమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం....




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాంజీ నాయక్, ఏఏపీసీ చైర్‌పర్సన్ సునీత, ప్రధానోపాధ్యాయుడు రాజు చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం నిర్వహించి వారికి విద్యా ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌందర్య, క్రాంతి పాల్గొని విద్యార్థులకు ఆశీర్వాదాలు అందించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల విద్యాభ్యాసానికి ఇది శుభారంభమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన...మహిళ సంఘాలకు ప్రత్యేక ప్రోత్సాహం....

గ్రామీణాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్య....

మహిళా సాధికారతకు మరో ముందడుగు....

బూర్జు బావి గ్రామంలో మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బూర్జు బావి గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం అందించే లక్ష్యంతో నిర్మించనున్న మహిళా సంఘం భవనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న లబ్ధిదారులు గ్రామ సర్పంచ్ వల్లాల వాసవి రమేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. గృహప్రవేశ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులను అభినందించి, వారికి పట్టుబట్టలు అందజేయడంతో పాటు యాటపొట్టేళ్ల కార్యక్రమానికి ఆర్థిక సహాయం కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని, మహిళా సంఘం భవనం నిర్మాణం ద్వారా గ్రామ మహిళలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు వివిధ సామాజిక కార్యకలాపాలకు ఒక వేదిక అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం అవుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని శివయ్యకు జల అభిషేకాలు....



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామంలో మంగళవారం రోజు గ్రామస్తులు వర్షాలు కురవాలని వేడుకుంటూ శివయ్యకు ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. బిందెలలో జలం పోసి వేపకొమ్మలతో ప్రదర్శనగా వెళుతూ గ్రామంలోని శివాలయంలో శివలింగంపై నీటితో అభిషేకం చేసి పూజలు చేశారు. వర్షాలు కురవాలని ఈ సందర్భంగా వేడుకున్నారు

## కొండ్రెడ్డిచెరువు గ్రామంలో ఇంటి ఇంటికి బడిబాట....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కొండ్రెడ్డిచెరువు గ్రామంలో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్, ఎఎపిసి చైర్‌పర్సన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలను, తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించాలని కోరారు. విద్య ప్రాముఖ్యతను వివరించి, ప్రతి చిన్నారిని పాఠశాలకు పంపాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ప్రజ్ఞ గ్రామస్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే.మహేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను మహేంద్ర వివరించారు

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం"
అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. ❋ సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి అరెస్ట్..

## రూ.100 కోట్ల ఆస్తులు గుర్తించిన ఏసీబీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, తెలంగాణ బ్యూరో :**
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ల్యాండ్ అండ్ సర్వే విభాగం డిప్యూటీ డైరెక్టర్ నరహరిని అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా నరహరి అవినీతి అక్రమాలపై నిఘా ఉంచిన ఏసీబీ అధికారులు, ఈ రోజు ఆయన ఇల్లు, కార్యాలయాలతో పాటు మొత్తం 8 చోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నరహరి కూడబెట్టిన భారీ అక్రమాస్తులు బయటపడటంతో అధికారులు విస్తుపోయారు.

ఇంట్లోనే రూ.1.54 కోట్ల నగదు.. బ్యాంకులో రూ.కోట్లు

నరహరి ఇంట్లో జరిపిన తనిఖీల్లో ఏకంగా రూ.1.54 కోట్ల ప్యాక్ చేసిన నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలను పరిశీలించగా.. వాటిలో మరో రూ.2.29 కోట్ల నగదు నిల్వలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటితో పాటు వివిధ బ్యాంకుల్లో ఆయన పేరిట ఉన్న రూ.5 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు సైతం బయటపడ్డాయి. కేవలం నగదు, డిపాజిట్లే కాకుండా భారీగా బంగారం, వెండి ఆభరణాలను కూడా ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. నరహరి నివాసం నుంచి 1.3 కిలోల బంగారం, అలాగే 8 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు.ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి నివాసాలు, కార్యాలయాలపై ఏసీబీ అధికారులు జరిపిన దాడుల్లో కళ్లు చెదిరే స్థాయిలో స్థిరాస్తులు బయటపడ్డాయి. హైదరాబాద్ లోని అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్ పరిధిలోని గచ్చిబౌలి లో ఒక జీ ప్లస్ 3 భవనాన్ని, నార్సింగిలో రెండు హైరైజ్ బిల్డింగ్స్‌ను, పుప్పాలగూడ, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో మరికొన్ని హైరైజ్ బిల్డింగ్స్‌ను నరహరి కూడబెట్టినట్లు అధికారులు గుర్తించారు. వీటితో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలో 5 ఓపెన్ ప్లాట్లు, మహేశ్వరంలో వ్యవసాయ భూమి, అలాగే ఛత్రినాకలో



ఒక జీ ప్లస్ 2 బిల్డింగ్ ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కోట్లాది రూపాయల విలువైన లగ్జరీ ఇళ్లు, ప్లాట్లు, భూములకు సంబంధించిన కీలక ఒరిజినల్ డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటన్నింటినీ అక్కడికక్కడే సీజ్ చేశారు. రహరి సంపాదనకు, దొరికిన ఆస్తులకు ఎక్కడా పొంతన లేకపోవడంతో ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నారు. ఈ అక్రమాస్తుల విలువ బహిరంగ మార్కెట్లో రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# బీబీనగర్ ఎయిమ్స్ తెలంగాణ ప్రజలకు మరింత చేరువ కావలి : ఎంపీ చామల

**బీబినగర్ ఎయిమ్స్ ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పన....**

**నూతన ప్రాజెక్టుల పురోగతిపై స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ**

**బీబినగర్ ఎయిమ్స్ లో స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ సమావేశం....**

**హాజరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
బీబినగర్ ఎయిమ్స్ ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టుల పురోగతిపై స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ అత్యున్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ఎయిమ్స్ బీబినగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఎయిమ్స్ అభివృద్ధికి మరియు రోగులకు మరింత మెరుగైన వసతులు కల్పించే దిశగా ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించి ఆమోదం తెలిపారు.బీబీనగర్ ఎయిమ్స్ తొలి స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ సమావేశంలో పాల్గొని, తెలంగాణలో వైద్య సేవలు మరియు వైద్య విద్యను మరింత బలోపేతం చేసే దిశగా బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఎన్.సి.సిమరియు హెచ్ఐటిఇఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫేజ్-1



నిర్మాణ పనుల పురోగతి, వాటి పూర్తి గడువులు, హెచ్ఎండిఎ కనెక్టివిటీ, టి.ఎస్.ఆర్.టి.సి ప్రజా రవాణా సౌకర్యాలు, ఫైర్ సర్వీసెస్ నుంచి అవసరమైన అనుమతులు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పనులను వేగవంతం చేయాల్సిన అవసరాను ప్రస్తావించడం జరిగింది. గుర్తింపు పొందిన జర్నలిస్టులు మరియు వారి కుటుంబాలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, రోగులు మరియు అత్యవసర సేవలకు ప్రయాణ సమయాన్ని తగ్గించేలా కోడమడుగు గ్రామం వైపు నుంచి యాక్సెస్ రోడ్ ఏర్పాటు చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించడం జరిగింది.అదేవిధంగా విశ్రామ్ సదన్ నిర్మాణం, రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు, ఇప్పటికే ఉన్న మౌలిక వసతుల సమర్థ వినియోగం, డెంటిస్ట్రీ విభాగం బలోపేతం వంటి ప్రతిపాదనలపై విస్తృతంగా మాట్లాడడం జరిగింది. ప్రజలకు మరింత



మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఈ అంశాలు కీలకంగా ఉంటాయని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.బీబీనగర్ ఎయిమ్స్ తెలంగాణ ప్రజలకు మరింత చేరువ కావాలని, అన్ని ప్రాజెక్టులు నిర్ణీత గడువుల్లో పూర్తై అత్యుత్తమ వైద్య సేవలు, వైద్య విద్య మరియు పరిశోధనకు కేంద్రంగా ఎదగాలని సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది.ఈ సమావేశంలో స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ డా. శైలేంద్ర హండు (ఎయిమ్స్ రిషికేశ్), ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, ఎయిమ్స్ కళ్యాణికి చెందిన ప్రొఫెసర్ డా. తీర్థంకర్ దేబ్, ఎయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మెడికల్ సూపరింటెండెంట్ డా. మహేశ్వర్ లక్కిరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ రాజనీష్ మిశ్రా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వి. శశికుమార్ హాజరయ్యారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన బీర్ల ఐలయ్య....

**అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.....**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య....**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... విగ్రహా గత మబ్బు ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని తెలిపారు, డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగంగా నిలిచిందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం వంటి విలువలకు అంబేద్కర్ పునాది వేశారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్య, హక్కులు, సామాజిక చైతన్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యను ఆయుధంగా మార్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువకులు, గ్రామస్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అంబేద్కర్ జయజయధ్వానాల మధ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

***గుండాల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య***

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 16, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని గుండాల మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామాభివృద్ధికి దోహదపడే పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలో పప్పు ప్రాసెసింగ్ యూనిట్‌తో పాటు ఆహార ధాన్యాల నిల్వ గోదాము నిర్మాణానికి, మహిళా సంఘం భవన నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణానికి, అలాగే పీర్ల కొట్టం నిర్మాణానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పాటు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసేందుకు గోదాముల నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పప్పు ప్రాసెసింగ్ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం



మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు నిర్మించడం జరుగుతోందని, మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. అలాగే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. పీర్ల కొట్టం నిర్మాణం ద్వారా స్థానిక ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అవసరాలు




తీర్చబడతాయని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తమిళ పొలిటికల్ థ్రిల్లర్‌లో సునీల్..

## 'అనంతన్ కాడు' నుంచి ఫస్ట్ లుక్!

తమిళ నటుడు ఆర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'అనంతన్ కాడు' నుంచి ఒక ఆసక్తికరమైన అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రముఖ తెలుగు నటుడు సునీల్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో సునీల్ 'సంపత్ రావు' అనే పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ మేరకు ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నిర్మాణ సంస్థ శ్రీ గోకులం మూవీస్ తమ ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది.జియెన్ కృష్ణకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్టయిన 'లూసిఫర్', 'ఎంపురాన్' చిత్రాలకు రచయితగా పనిచేసిన మురళీ గోపి ఈ సినిమాకు కథ అందించడం విశేషం. మినీ స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ వినోద్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టైటిల్ టీజర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచింది. యాక్షన్ సన్నివేశాలతో పాటు, నేపథ్యంలో వినిపించే ఒక కవిత హీరో ఆర్య పాత్ర స్వభావాన్ని తెలియజేసేలా ఉంది. విధికి, కుట్రలకు భయపడని ఒక తిరుగుబాటు నాయకుడిగా ఆర్య పాత్ర ఉండబోతున్నట్లు టీజర్ సూచిస్తోంది.ఈ చిత్రంలో ఆర్య, సునీల్‌తో పాటు రెజీనా కసాండ్రా, నిఖిల విమల్, ఇంద్రాన్స్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, ఎస్ యువ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. భారీ తారాగణం, ప్రముఖ సాంకేతిక నిపుణులతో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.



## స్టార్‌డమ్‌తో నాలో అహంకారం పెరిగింది

స్టార్‌డమ్ మత్తులో తాను కూడా కొట్టుకుపోయానని, వరుస విజయాలు తనలో అహంకారాన్ని పెంచాయని ప్రముఖ నటి సమంత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనారోగ్య వల్ల ఇటీవల తీసుకున్న విరామం తన జీవితాన్ని, కెరీర్‌ను కొత్త కోణంలో చూసేలా చేసిందని వెల్లడించారు.'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సమంత తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. "చిన్న పట్టణం నుంచి వచ్చిన ఓ అమ్మాయిగా స్టార్‌డమ్‌ను అనుభవించడం నాకు ఆశ్చర్యంగా అనిపించింది. ప్రేక్షకులు నా పేరును అరుస్తూ, నా సినిమాల కోసం ఎదురుచూడటం చూసి మరింత కష్టపడ్డాను. ఓ దశలో స్టార్‌డమ్ అనే ఆటకు బానిసయ్యాను. ఏడాదిలో ఐదు సినిమాలు చేశాను. అవన్నీ హిట్లు కావడంతో నాకో 'గోల్డెన్ లెగ్' ఉందని అందరూ అనేవారు. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఉండాలనే ఒత్తిడిని నేనే నాపై పెట్టుకున్నా" అని చెప్పారు."అప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఇంకా ఎక్కువ సినిమాలు చేయాలనుకునేదాన్ని. నటిగా నాకు ముగింపు ఉండదనుకున్నాను. అదే ఒక రకమైన అహంకారం. కానీ ఆ విరామం తర్వాత నా కెరీర్‌కూ ఓ ముగింపు ఉంటుందనే విషయాన్ని అర్థం చేసుకున్నా. అది నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చింది. తిరిగి సినిమాల్లోకి వస్తే కొన్ని పాత అలవాట్లు మార్చుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నా" అని సమంత తెలిపారు.2022లో తాను మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో బాధపడుతున్నట్లు సమంత వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న విడుదల కానుంది.




# ఆ పాటలో ఇంకాస్త బాగా చేసి ఉండాల్సింది

రజినీకాంత్ నటించిన 'జైలర్' చిత్రంలోని 'నువ్వు కావాలయ్యా' పాట ఎంత పెద్ద హిట్టో అందరికీ తెలిసిందే. ఈ పాటలో తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన నటి తమన్నా, ఆ పాటలో తన పెర్ఫార్మెన్స్ పట్ల తాను సంతృప్తిగా లేనని తాజాగా వెల్లడించారు. ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరా ఖాన్ తన యూట్యూబ్ వ్లాగ్ కోసం ముంబైలోని తమన్నా ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరూ తమన్నా కెరీర్‌లోని పలు పాటల గురించి మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే 'కావాలయ్యా' పాట ప్రస్తావన వచ్చింది. అప్పుడు తమన్నా మాట్లాడుతూ, "ఆ పాట షూటింగ్ సమయంలో నా నటనపై నేను కొంచెం అసంతృప్తిగా ఉన్నాను. ఇంకా మెరుగ్గా చేసి ఉండాల్సింది అనిపించింది" అని తెలిపారు.దీనికి ఫరా ఖాన్ స్పందిస్తూ, "నువ్వు ఎప్పుడూ ఇంకా బాగా చేయొచ్చు అని భావించే రకం" అని అన్నారు. తాను శిక్షణ పొందిన డ్యాన్సర్‌ని కాదని, 'ఆజ్ కీ రాత్' అనే పాట కోసం 15 రోజులు రిహార్సల్స్ చేశానని, అలాంటి సమయం కేటాయించాలని కోరుకుంటానని తమన్నా వివరించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన 'కావాలయ్యా' పాటకు శ్రీసాయి కిరణ్ సాహిత్యం అందించారు. సింధుజా శ్రీనివాసన్, అనిరుధ్ రవిచందర్ ఆలపించారు.ఇక సినిమాల విషయానికొస్తే, తమన్నా ప్రస్తుతం పలు ఆసక్తికర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్వాన్ -- ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే చిత్రంలో నటిస్తున్నారు. అలాగే, ఆమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా నటిస్తున్న 'రాగిణి 3' అనే హారర్ చిత్రంలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన శ్రీముఖి

యాంకర్, నటి శ్రీముఖి తన పెళ్లి గురించి చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సమంత తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ... "ఈ సినిమా ప్రారంభమైనప్పుడు సమంత పెళ్లి జరిగింది. ఇప్పుడు సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ అయితే నా పెళ్లి కూడా జరగాలని కోరుకుంటున్నాను" అని నవ్వుతూ వ్యాఖ్యానించింది. సరైన పెళ్లి కొడుకు కోసం ఎదురుచూస్తున్నానని, దొరికిన వెంటనే పెళ్లి చేసుకుంటానని తెలిపింది.ఈ సందర్భంగా ప్రేక్షకులు, సినీ ప్రముఖులు చప్పట్లతో స్పందించగా, అభిమానులు సోషల్ మీడియాలో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొందరు "త్వరలో గుడ్ న్యూస్ చెప్పండి" అంటూ సరదా కామెంట్లు చేస్తున్నారు. కాగా, దర్శకురాలు నందినీ రెడ్డి తెరకెక్కించిన 'మా ఇంటి బంగారం' జూన్ 19న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీముఖ కీలక పాత్ర పోషించింది.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.